# బ్యాడ్మింటన్‌లో ఏసీపీకి కాంస్య పతకం

నవతెలంగాణ - హయత్ నగర్



పుల్లెల గోపిచంద్ అకాడమీ గచ్చిబౌలిలో ఈ నెల 17 నుండి 21 వరకు ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2023-2024 పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న పి. కాసిరెడ్డి మెన్స్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి కాంస్య పతకం సాధించాడు. ఈ మేరకు శనివారం రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఏసీపీని అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని, అందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని కమిషనర్ భరోసా ఇచ్చారు.

# ఏసీపీ కాశిరెడ్డికి బ్యాడ్మింటన్‌లో కాంస్య పతకం



ఈనాడు-హైదరాబాద్: ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో కాంస్య పతకం సాధించిన వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డిని కమిషనర్ తరుణ్‌జోషి అభినందించారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని కార్యాలయంలో కమిషనర్‌ను ఆయన కలిశారు. కాశిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని, అవసరమైన ప్రోత్సాహం తమనుంచి అందుతుందని హామీ ఇచ్చారు.

# కాంస్య పతకం సాధించిన వనస్థలిపురం ఏసిపి కాసిరెడ్డి

రంగారెడ్డిజిల్లా(మీవార్త ప్రతినిధి) భూతం శ్రీకాంత్



గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద  బ్యాడ్మింటన్ అకాడమీలో మార్చి 17 నుండి 21వ తేదీల మధ్య జరిగిన ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2023-2024 పోటీలలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ఏసిపి అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న పి.కాసిరెడ్డి మెన్స్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి కాంస్య పతకం సాధించడం జరిగింది ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ అభినందించారు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని అందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని కమిషనర్ తెలిపారు.